# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–2 29, నవంబరు, 2014

మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల పరిధిలో ఉండే ముచ్చర్ల, రాచకొండ, ఆమనగల్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వచ్చే బుధవారం ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించేందుకు, ప్రాథమిక అంచనాలు రూపొందించేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు ఆదివారం ఆ ప్రాంతాల్లో పర్యటిస్తారు.

---------------------------------------------------

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–3 29, నవంబరు, 2014

ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీరు అందించకుంటే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగమని ప్రతిజ్ఞ చేసిన నేపథ్యంలో అధికారులు మరింత వేగంగా వాటర్ గ్రిడ్ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అదేశించారు. పంచాయతిరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి రేమాండ్ పీటర్ తదితరులతో ముఖ్యమంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. అందరు అధికారులు నిర్ణీత సమయంలో తమకు అప్పగించిన పనులు పూర్తి చేయాలన్నారు. వాటర్ గ్రిడ్ పనుల విషయంలో తన ఆకాంక్షను అర్థం చేసుకోవాలని, పనుల నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. వాటర్ గ్రిడ్ తో పాటు వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరును సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్లు, ఇతర ముఖ్య అధికారులతో సోమవారం సచివాలయంలో సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.

---------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం